


# కరపత్రం

SINCE 2014

శనివారం జూన్ 21 2025 సంపుటి :0 సంచిక :246 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం: రేవంత్‌రెడ్డి



**బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

దిల్లీ: బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. "ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. 2లో

## ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ

**• ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి దిశగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.**



వివరాలు 2 లో..

## విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని : మంత్రి సీతక్క

- గిరిజనులను చెట్లకు కట్టేసి కొట్టించిన చరిత్ర బీఆర్ఎస్ ది
- రాహుల్ గాంధీది స్వాతంత్ర్యం కోసం పోరాడిన కుటుంబం
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

## పరస్పర అవగాహనతో కాంగ్రెస్, భారాస ముందుకెళు న్నాయి: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## కేసీఆర్‌ను విలన్ చేసే యత్నంలో హరీష్

- నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్
- జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు
- భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్



బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. 2లో

## భారత్ కోసం గగనతలాన్ని తెరచిన ఇరాన్.. 1000 మంది విద్యార్థులు స్వదేశానికి!



**• ఇటీవల తన గగనతలాన్ని మూసివేసిన ఇరాన్.. భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది.**

ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల తన గగనతలాన్ని మూసివేసిన ఇరాన్.. 2లో

## పోలవరంతో భద్రాచలం మునక

- రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో
- ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

పోలవరం నిర్మాణంతో భద్రాచంల పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. 2లో



## వాటికి పెట్టే ఖర్చుతో

### మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు: ఎమ్మెల్యే కూనంనేని

**• కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక**

హైదరాబాద్: మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి.. వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. 2లో



కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం జూన్ 21 2025

# వాసు బాబుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ (20)** అమెరికా నుండి హైదరాబాద్ కు విచ్చేస్తున్న మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనిగరం వాసు బాబు ( శ్రీనివాస్ రెడ్డి) కి పలువురు కాంగ్రెస్ నాయకులు స్వదేశ ఆగమన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్, మాజీ ఎంపిటిసి మానేటి లింబాద్రి, పియుసిఎస్ డైరెక్టర్లు ఎలియా రెడ్డి, మూడు అశోక్, చేపూరు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కం దేవదాస్, సోమిడీ దేవేందర్, పోతు నర్సయ్య, బాల్కొండ ఆర్మూర్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271.20 కోట్ల రైతు భరోసా నిధులు జమ.

**– కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**



**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 20**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271. 20 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ తేజస్ తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,89,371 మంది రైతులకు నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 నుండి నాలుగు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 2,61,912 మంది రైతుల ఖాతాలలో రూ. 271.20 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు. రైతులు కొత్త పాస్ బుక్కులు(05.06.2025 రోజు వరకు) వచ్చిన వారు వ్యవసాయ విస్తీర్ణాధికారులను కలసి సరైన పత్రాలను సమర్పించాలని అన్నారు. వాడుకలో ఉన్న బ్యాంకు అకౌంట్ నెంబర్లను అందించాలని కలెక్టర్ సూచించారు.

## శాశ్వత అభివృద్ధి దిశగా మేడారం



తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో వనదేవతలు కొలువుదీరిన మేడారం నిత్య జాతరలా మారింది. ప్రస్తుతం సెలవు రోజుల్లో పది వేలు, సాధారణ రోజుల్లో మూడు వేలకు తగ్గకుండా భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. దీంతో ఇక్కడికొచ్చే వారికోసం శాశ్వత ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ దిశగా నిధులు మంజూరు చేసి పనులు చేపడుతోంది.
గతంలో మహాజాతరకు కేవలం నెల, రెండు నెలల ముందే ప్రభుత్వం పనులు చేపట్టేది. దీంతో నాణ్యత ప్రమాణాలు లోపించి గుత్తేదారులకు కాసుల వర్షం కురిసేది. ప్రస్తుతం ఆ తీరు మారింది. జాతరతో సంబంధం లేకుండా మేడారంలో పనులు జరుగుతున్నాయి.
రూ. 5 కోట్లతో జంపన్నవాగు సుందరీకరణ
అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని అందించేందుకు మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టిసారించారు. జాతరకు చేసిన ఏర్పాట్లను ఆ తర్వాత తొలగిస్తారు. దీంతో ఉత్సవం అనంతరం మేడారం కళావిహీనంగా మారుతుంది. నిత్యం వేలాదిగా తరలివస్తున్న భక్తులు మేడారం పరిసరాల్లో ఉన్న సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవతల దర్శనం అనంతరం విశ్రాంతి తీసుకొనేందుకు, ఆహ్లాదంగా గడిపేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేవు. దీనిపై స్వయంగా మంత్రి ప్రత్యేక చొరవ చూపి భక్తులు ఎక్కువ సంఖ్యలో విడిది చేసే జంపన్నవాగు, మరికొన్ని ప్రదేశాల్లో పచ్చదనం పెంచడం.. విశ్రాంతి తీసుకొనేందుకు పర్యాటకశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేయగా ప్రభుత్వం రూ. 5 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

# ప్రజాసేవ చేయకపోతే

## ప్రశాంతంగా పడుకోలేను: మోదీ

మొదటి పేజీ తరువాయి
అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బిహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు.
"బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

# వాటికి పెట్టే ఖర్చుతో

### మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు: ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి
ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ. 20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉద్ధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు.
"3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ. 10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి.
పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలి. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకు? తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి"అని ఎమ్మెల్యే కూనంనేని కోరారు.

# విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి
దేశంలో పేదలకు భూములు, ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వని బీజేపీ కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. రాష్ట్రంలో గిరిజనులను చెట్టుకు కట్టేసి కొట్టించిన చరిత్ర బీఆర్ఎస్ దని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని పేర్కొన్నారు.
గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని ములుగులోని గట్టమ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంచర్ల వరకు 2 వేల మంది యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఓ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మూడుసార్లు ప్రధానిగా అవకాశం వచ్చినా తృణప్రాయంగా వదిలేసి, పేదల కోసం పోరాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు.
త్యాగాలు చేసిన నెహ్రూ, ఇందిరాగాంధీ, సోనియాగాంధీలపై బీజేపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుపేదలకు ఏకకాలంలో 5 లక్షల ఇండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు చేసిందేమీ లేదన్నారు. కాళేశ్వరం పేరిట చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేయించిన నీచ సంస్కృతి బీఆర్ఎస్‌పార్టీదన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌విజయానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి సామ రామ్మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, రాష్ట్ర ఇన్‌చార్జి ఖలీద్, జిల్లా అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధం: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది.
ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి బేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# కెసిఆర్‌ను విలన్ చేయే యత్నంలో హరీష్

మొదటి పేజీ తరువాయి
జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## పోలవరంతో భద్రాచలం మునక

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## పరస్పర అవగాహనతో కాంగ్రెస్, భారాస ముందుకెళ్తున్నాయి: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: కాంగ్రెస్, భారాస పార్టీలు పరస్పర అవగాహనతో ముందుకెళు తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస పాలనలో జరిగిన అవినీతిపై ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని రక్షించాలంటే భాజపా ప్రభుత్వం రావాలని.. ప్రజలకు విశ్వాసం కల్పించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు జరగవని పేర్కొన్నారు. కేంద్రం సాయంతోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు.

## భారత్ కోసం గగనతలాన్ని తెరచిన ఇరాన్.. 1000 మంది విద్యార్థులు స్వదేశానికి!

మొదటి పేజీ తరువాయి
భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన దాదాపు 1000 మంది భారతీయులు కొన్ని గంటల్లో భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సింధు' లో భాగంగా ప్రత్యేక విమానాల్లో వీరు స్వదేశానికి రానున్నారు.ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్‌లోని పలు నగరాల నుంచి ప్రత్యేక విమానాలు భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. తొలి విమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు దిల్లీ చేరుకోనుండగా.. మరో రెండు విమానాలు శనివారం దిగనున్నట్లు సమాచారం. అయితే, దీనికి ముందు ఇరాన్ నుంచి ఇప్పటికే 110 మంది విద్యార్థులు దిల్లీకి చేరుకున్నప్పటికీ వీరు తొలుత ఆర్మేనియా.. అక్కడ నుంచి భారత్‌కు వచ్చారు.అమెరికా గ్రీన్‌సిగ్నల్ కోసం వేచి చూడలేం: నెతన్యాహు వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతిదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం జూన్ 21 2025

## స్కూటీ కి లక్ష .. నంబర్ కు 14 లక్షలు

– చారాణ కోడికి .. బారాణ మసాలా

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తమ వాహనాలకు ఫ్యాన్సీ నంబర్ ఉండాలని చాలా మంది కోరుకుంటారు. అందుకోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడరు.హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తన స్కూటీకి ఫ్యాన్సీ నంబర్ కోసం ఏకంగా రూ.14 లక్షలు




వెచ్చించాడు.HP21C 0001 నెంబర్‌కు భారీ మొత్తం చెల్లించి దక్కించుకున్నాడు.రూ.14 లక్షలతో లగ్జరీ కారే వస్తుందిగా.. ఇదెక్కడి పిచ్చి అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## పాస్టర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బండి సంజయ్


**శ్యాం ప్రసాద్ గట్టాడి, కరపత్రం ఆర్మూర్**
ఇటీవల ఓ పాస్టర్ బజారు మహిళలే మల్లె పువ్వులు పెట్టుకుంటారు అంటూ అసహ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు సంచలన రేపడం తోపాటు,మహిళల్లో తీవ్ర ఆగ్రహం,ఆవేశం రగిలింది. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అవమానపరిచేలా మత ప్రబోధకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దీనిపై తెలుగు రాష్ట్రాల మహిళలు ఫిర్యాదు చేయడం గర్వించదగ్గ విషమయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను చేసిన వారిని కఠినంగా



శిక్షించాలని చెప్పారు.మతాన్ని అడ్డుపెట్టుకుని మహిళలను అవమానిస్తే సహించమని పేర్కొన్నారు.మతం వ్యక్తిగత విశ్వాసం. దేవుడిని దర్శించుకునే మార్గం.మతం ప్రజల్లో సామరస్యం పెంపొందించాలి తప్ప సంఘర్షణ రేపకూడదు అని ఆర్మూర్ రైతు నాయకుడు దుబ్బ గంగ రాజేశ్వర్ అన్నారు.క్రైస్తవ మతం కేవలం మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థగా మారిందని అన్నారు. మత మార్పిడులు చేస్తూ సంఖ్యను పెంచుకొనే కార్యక్రమం తప్ప, ఈ పాస్టర్లకు దైవ జ్ఞానం ఏ మాత్రం లేదని అన్నారు

## దేశవ్యాప్తంగా 5,608.. కోవిడ్-19 యాక్టివ్ కేసులు

– జాగ్రత్తగా ఉండండి .. భయపడవద్దు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కేంద్ర ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం.. శుక్రవారం నాటికి దేశవ్యాప్తంగా 5,608 కొవిడ్-19 యాక్టివ్ కేసులు నమోదైనాయి.జనవరి 1 నుంచి ఇప్పటివరకు 120 మంది ప్రాణాలు కోల్పోగా.. 24 గంటల్లో 4 కొవిడ్ మరణాలు సంభవించాయి.కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉండగా, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల్లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. ఏపీలో 44, తెలంగాణాలో 9 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి.ఇన్‌ఫెక్షన్ తీవ్రత తక్కువగానే ఉందని అధికారులు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు


**– అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గుమ్మల గంగన్న**

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటు జరిగింది.16 కుల సంఘాల సభ్యుల సమావేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గుమ్మల గంగన్న,ఉపధ్యక్షుడీగా దుంపెట మహేష్ ,కోశాధికారి గా పుప్పాల అశోక్,రెటర్ గా సందుపట్ల వేణుగోపాల్ లు ఎకగ్రివంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా కల్లెడ నరేంధర్ ,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు,పట్నం



నూతనం గా ఎన్నికైన అభివృద్ధి కమిటీ కార్యవర్గం

రాములు,అల్లెపు చిన్న నర్సయ్య,ఇజాపు రాజగంగారాం లు నియమకం అయ్యారు. అనతరం గ్రామం లోని అతిపురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు.నుతనం గా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు



అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ గుమ్మల గంగన్న

తెలిపారు.కాగ నుతనగా నియమకం అయిన కార్యవర్గం సవత్సరం పాటు పనిచేస్తుంది.

## కోరుట్లలో సామూహిక వాసవి మాత పారాయణం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
కోరుట్ల పట్టణంలోని ఆర్యవైశ్యుల దేవత అయిన శ్రీ వాసవి మాత దేవాలయంలో, మహిళలు సామూహికంగా పూజలు జరిపారు.వాసవి మాత పారాయణం, అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సిమ్మింగ్ పూల్ లో జల యోగ



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

**మెట్‌పల్లి పట్టణంలో యోగా దినోత్సవం జరిగింది.**
యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం జల యోగా శిక్షకులు, సైకాలజిస్ట్ డాక్టర్ గుండేటి రాజా రత్నాకర్ మెట్‌పల్లి శివారు ప్రాంతంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ లో జల యోగ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శిక్షకులు డాక్టర్ రాజా రత్నాకర్ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరూ చేయడంతో ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఎవరికైనా శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, సంప్రదించి శిక్షణ తీసుకోవాలని అన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



వాటర్ ప్యూరిఫైయర్ అందచేస్తున్న శ్రీకాంత్

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎంపీపిఎస్ ప్రాథమిక పాఠశాలకి విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం ఇటివల కీ.శే. శ్రీ బర్మ నాగేష్ జ్ఞాపకార్థం నిర్వహించి క్రికెట్ టోర్నీలో గెలుపొందిన గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు కు వచ్చిన బహుమతి రూపాయలతో విద్యార్థుల అవసరాలకోసం శుక్రవారం గ్రామంలో"గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు" సభ్యులు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు.ఈకార్యక్రమంలో క్రికెట్ జట్టు సభ్యులు గుడురు శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ , నాయకులు అంకతి రాజన్న,పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పెద్దమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
కోరుట్ల లోని అయిలపూర్ రోడ్ లో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలో 35 లక్షల నిధుల మంజూరు



– ఎంపీ బండి సంజయ్ కుమార్ కు అభినందలు తెలిపిన బీజేపీ నాయకులు

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కరీంనగర్ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కథలాపూర్ మండలంలోని ఆరు గ్రామాలకు కిచెన్ షెడ్ల నిర్మాణం కొరకై ఆరు స్కూల్స్ కి మొత్తం రూ. 35లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కథలాపూర్ లో ఎంపీ బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకుడు శ్రీ కొడిపెల్లి శంకర్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఎంపీ,కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓపెన్ జిమ్ లను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, వేంపేట గ్రామాల్లో శుక్రవారం పది లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఓపెన్ జిమ్ లను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం పరికరాలను పరిశీలించారు.వ్యాయామం శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు.

**– జీవితానికి డబ్బు ఇంత అవసరమో, ఆరోగ్యం కూడా అంతే అవసరమని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.**

**– జీవించడాని డబ్బు సంపాదినట్టే, ఆరోగ్యం కూడా సంపాదించుకోవాలని అన్నారు.**

## BC SC ST - JAC ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డా. విశారదన్ మహారాజ

**కరపత్రం కోరుట్ల జూన్ 20:**
1 లక్ష కిలోమీటర్ల "మా భూమి రథయాత్రలో" భాగంగా (20బి06బి2025)... 68 వ రోజు ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లని సందర్శించి.. అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకి పంపిణి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విశారదన్ మహారాజ్.....

కరపత్రం తెలుగు దిన పత్రిక

శనివారం జూన్ 21 2025

# ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్ చేయడం తో పాటు యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్. టి.ఓ ఆఫీస్ నందు ధర్నా
- అర్ టి ఓ అధికారి వెంకటరమణ గారికి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి



**ఖమ్మం, కరపత్రం ప్రతినిధి జూన్ 20:**
విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నేటికీ రొండు వారలు కావస్తున్న స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నే రోడ్లపైకి ఖమ్మం జిల్లా కేంద్రం లోని విద్యాసంస్థల యజమాన్యాలు ఇప్పటికీ దరఖాస్తు లు చేయకుండానే ఫిట్నెస్ లేని బస్సుల ను రోడ్లపై తిప్పుతున్న రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వొంగూరి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఫిట్నెస్ లేని బస్సు లను సిజ్ చేయాలనీ కోరుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు ధర్నా అనంతరం ఆర్ టి ఓ అధికారి వెంకటరమణ గారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ. మోటార్ వాహనాల చట్టం ప్రకారం వాహనాలను నడిపే డ్రైవర్ల వయసు 60 ఏళ్లలోపు ఉండాలిని. డ్రైవర్ భారీ వాహనాల లైసెన్స్ తో పాటు విద్యార్థులు బస్సు ఎక్కే, దిగే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు సహాయకుడుని నియమించాలి అలాగే బస్సులో ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు, సీట్ల మధ్య నిర్ణీతస్థాయిలో ఖాళీ, అత్యవసర మార్గాలు ఉండాలి. వాహనానికి సంబంధించి ఆర్‌సీ, పొల్యూషన్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరి. వీటితోపాటు వాహనం టైర్లు, బ్రేకులు, ఇంజిన్ సరైన కండీషన్ తో బస్స్ లు ఉండాలి కానీ ఖమ్మం జిల్లా కేంద్రం లోని ప్రైవేట్ బస్స్ లు ఏ ఒక్క నిబంధనలకు పాటించకుండా బస్స్ లు నడుపుతున్నారని యాజమాన్యం పై వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనల ప్రకారం వాహనం ఉందా? లేదా? అన్నది పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా.. జిల్లా లోని కొందరు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు నిబంధనల్ని గాలికి వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా జిల్లా మంత్రులు, కలెక్టర్ పాటించుకోపోవడం విడ్డురంగా ఉంది అన్నారు. బస్సులో ప్రాథమిక చికత్స, అగ్నిమాపక కిట్ వంటివి ఉన్నాయా? లేదా? అన్నది పట్టించుకోవడం లేదు. బ్రేకులు, ఇంజిన్ కండీషన్‌లో లోపాలున్నా చూసీచూడనట్టు జిల్లా రవాణా శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని అధికారులు పై వారు మండి పడ్డారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్ చేయడం తో పాటు 15 ఏళ్లు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిరగరాదు కానీ జిల్లా కేంద్రం లో ఏదేచ్ఛగా ప్రైవేట్ స్కూల్స్ బస్స్ లు ఫిట్‌నెస్ లేని బస్సుల్లో విద్యార్థుల్ని అధికంగా తీసుకెళ్తేతున్నారు అని ఆ వాహనాల్ని సీజ్ చేయడంతోపాటు యాజమాన్యాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను వారు డిమాండ్ చేశారు లేని పక్షం లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు. యశ్వంత్,కార్తీక్, సందీప్, నవీన్, సతీష్, ఉమర్, అనిల్, అఖిల్ , ఉమేష్ ,సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు పేదల లకు సొంతింటి నీ పొందడానికి పొద్దుటూరి వినయ్ రెడ్డి కృషి



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ ( 20)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు, దీనిలో భాగంగా జిల్లా ముఖ్య నాయకులతో ఇన్చార్జి మినిస్టర్ తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నియోజకవర్గంలో మంజూరైనటువంటి 3500 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టుటకు దృఢ సంకల్పంతో ఉన్నారు, దీనిలో భాగంగా పేదలకు ఇంటి నిర్మాణం భారం కాకుండా అతి తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం చేపడుతున్న జర్మనీ టెక్నాలజీ పద్ధతిని పలువురు నాయకులతో కలిసి పరిశీలించి నియోజకవర్గంలో అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా పేదలకు ఇంటి నిర్మాణ భారం తగ్గుతుందని దీనితో పాటు సమయ భావం తగ్గుతుందని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు .

# కొటార్మూర్ లో ఆర్ డి ఓ కి వినతి పత్రం నిర్మాణాలు ఆపండి

## - మైలారం బాలు హెచ్చరిక



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జూన్ (20)**
కొటార్మూర్ గ్రామం లో మున్సిపల్ పరిధిలో సర్వే నంబర్ 202/3 లో బోరి గల ప్రశాంత్ కు -5 గుంటల భూమి ఉంది కానీ అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగల నర్సారెడ్డి అనే వ్యక్తి అందులో ఇండ్లు నిర్మిస్తున్నాడని అసైండ్ మెంట్ భూమి లో నిర్మాణాలు ఆపాలని అందులో పట్టాదారుల పేర్ల తో భూమి లో పేర్ల బోర్డు ల ను ఏర్పాటు చేసి అలాగే రోజు ఆర్డీఓ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వెంటనే ఆర్డీఓ మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు భూమి విషయం తేల్చాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ మైలారం బాలు, పట్టాదారులు బొరిగెల ప్రశాంత్ , శేఖర్ లు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు





**సూర్యపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 20**
యోగా నేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని భానుపురి ఉన్నత యోగమండలి నిర్వాహకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సాధకులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతము నుండి వచ్చిన ఈ యోగ కు పరమశివుడు ఆద్యులు అని తెలిపారు. మానవుని శారీరక మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నింటిని సమగ్రంగా సంయోగపరచి స్థిరమైన సంతృప్తికరమైన ఉత్పాదన జీవితాన్ని సాధించేందుకు ఆధ్యాత్మికంగా ఈశ్వరునితో ఏకమయేందుకు దోహదం చేసేదే యోగాన్ని తెలిపారు. యోగా అంటే చాలామంది శారీరక కదలికలు శ్వాస ప్రక్రియను మాత్రమే అనుకుంటారు కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి ఆత్మశక్తుల కలయిక యోగాన్ని తెలిపారు. యోగా చేయడం వల్ల ఎముకలు దృఢంగా శక్తివంతం చేయడంతోపాటు, రోగా నిరోధక శక్తిని పెంపొందించి అధికంగా ఆహారము తినాలి అనే మీ కోరికకు యోగ అడ్డుకట్ట వేస్తుందన్నారు. నిద్రలేమిని తట్టుకోవడం, రక్తపోటును తగ్గించడం, గుండె యొక్క ఆరోగ్యాన్ని పెంచడం, శారీరక నైపుణ్యాన్ని పెంచుతూ మతిమరుపును తగ్గిస్తుందనీ అన్నారు. చేతులు కాళ్లలో తిమ్మిరి ఉండడం సమన్వయం చేస్తుందన్నారు. అలసటను దూరం చేయడంతో పాటు మధుమోహాన్ని నియంత్రిస్తుందన్నారు. మల బద్ధకమును నయం చేసి కండరాల బలాన్ని పెంచుతుంది అన్నారు. ఎన్నో ప్రయోజనాలు ఉండే ఈ యోగాన్ని ప్రతి ఒక్కరు తమ దీన చర్యలలో బాగం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పుట్టినరోజు శుభ సందర్భంగా ఉస్మానియా మస్జిద్ లో ముస్లిం మైనార్టీ లు ప్రత్యేక ప్రార్థనలు.

- ఉత్తమ్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు.



**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 20**
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉస్మానియా మస్జీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు శుక్రవారం హుజూర్ నగర్ లోని ఉస్మానియా మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజా ప్రభుత్వంలో మరింత ప్రజాసేవ చేయాలని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఫోన్ లో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు హాజీ మహమ్మద్ అబ్దుల్ మజీద్ షేక్ బిక్కన్ షేక్ ఖాదర్ సాబ్ షేక్ రాజా అలీ బాబా ఎండి ఇబ్రహీం షేక్ జానీ పాషా ఎండి జానీ మియా షేక్ సుభాని షేక్ నాగుల్ మీరా ఎండి సిరాజ్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకపోతే ఉద్యమిస్తాం.

- డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ డిమాండ్.

**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కరపత్రం ప్రతినిధి జూన్ 20**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యా సంస్థల యాజమాన్యాలకు వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని, ఫిట్నెస్ కలిగిన బస్సులను మాత్రమే నడిపించాలని, అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ మెజెర్మెంట్స్ ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్ యూనిఫామ్స్,షూస్,టై,ఐడి కార్డు పేరుతో చేసే అడ్డగోలు దందా మరియు అడ్మిషన్ ఫీజుల రూపంలో వేల రూపాయల అక్రమ వసూళ్ళను నిలిపివేయాలని ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ఈ ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను అందించాలని వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. అధిక ఫీజుల దందాని అపకపోతే డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, కార్యదర్శి మీసాల వీరబాబు సభ్యులు రామాల అనిల్, నక్కిన బోయిన శంకర్, గోపి, రాము, జడ రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకి సంబంధించి గ్రౌండింగ్ పూర్తి చేయాలి

- నాలుగు దశలలో ఎప్పటికప్పుడు ప్రతి వారం హౌసింగ్ ఎ ఈ లు ఫోటో కాప్చర్ చేసి రిపోర్ట్ హౌసింగ్ పి డి కి పంపాలి.
- హౌసింగ్ అధికారులతో వేబేక్స్ నిర్వహించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**సూర్యాపేట జిల్లా కరపత్రం ప్రతినిధి జూన్ 20**
పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకి సంబంధించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు హౌసింగ్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి పునాది నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ , ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశలలో ఎప్పటికప్పుడు ప్రతి వారం హౌసింగ్ ఎ ఈ లు ఫోటో కాప్చర్ చేసి రిపోర్ట్ హౌసింగ్ పి డి కి పంపిస్తే ప్రతి శనివారం రోజు రాష్ట్ర స్థాయి అధికారులకి ఇండ్ల నిర్మాణానికి సంబందించిన చెల్లింపులు కొరకు పంపటం జరుగుతుందని ప్రతి సోమవారం లబ్దిదారుల అకౌంట్ లో అమౌంట్ చెల్లింపులు చేయటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఏమైనా టెక్నీకల్ సమస్యలు, లబ్ధిదారుల పేర్లు,బ్యాంకు అకౌంట్ నెంబర్ లో తప్పులు, ఏమైనా ఉంటే ప్రజలకి ఇబ్బంది కల్గించకుండా అధికారులు సరిచేయాలని సూచించారు.ఈ వెబ్ క్స్ సమావేశం లో హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటీ డి ఈ జబ్బార్,హౌసింగ్ ఎ ఈ లు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రమాణ స్వీకరణ మహోత్సవ ఆహ్వానం



**నిజామాబాద్,కరపత్రం ప్రతినిధి జూన్ (20)**
నిజామాబాద్ జిల్లా పద్మశాలి పట్టణ అధ్యక్షుడిగా రిటైర్డ్ తహసిల్దార్ పెంట దత్తాత్రి ఎన్నికైనారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్,మాజీ ఎంపిటిసి మానేటి లింబాద్రి, పెర్కిట్ రెండవ తర్ప ఉపాధ్యక్షుడు శంకర్, నిజామాబాద్ నీల కంఠేశ్వర చైర్మన్ జిల్లా మహేష్, మాజీ నిజామాబాద్ జిల్లా పట్టణ అధ్యక్షుడు ఎస్.ఆర్ సత్యపాల్ లకు ఈ నెల 22న తేదీన జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలని ఆహ్వానాన్ని అందించారు.